GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా


సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 256 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 16-03-2025 | పేజీలు : 3

## మంత్రులుగా చేశామనడానికి అర్హత ఉందా?

### బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్




**టి మీడియా, మార్చి 15, హైదరాబాద్ బ్యూరో :**

గవర్నర్ ప్రసంగం లేకుండానే 2022 బడ్జెట్ సమావేశాలు ప్రారంభించారని, 2023లోనూ గవర్నర్ ప్రసంగం లేకుండానే బడ్జెట్ సమావేశాలు ప్రారంభించాలనుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కోర్టు కఠినంగా వ్యవహరించడంతో గవర్నర్ ప్రసంగానికి గత ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితోనే వ్యవస్థలు ఏర్పడ్డాయని, వాటిని మనం గౌరవించాలని పేర్కొన్నారు. ప్రభుత్వాలు వ్యక్తుల ఆస్తులు కాదని, బలహీన వర్గాలకు చెందిన మహిళా గవర్నర్‌ను గత ప్రభుత్వం అవహేళన చేసిందని మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా సీఎం శాసనసభలో మాట్లాడారు. మంత్రివర్గం ఆమోదించిన అంశాలనే ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తమది కాంగ్రెస్ ప్రభుత్వమని, ఇది ప్రజా పాలన అని వ్యాఖ్యానించారు. తమ విధానం, ఆలోచనలు, తాము ప్రజలకు చేసిన పనులు మాత్రమే గవర్నర్ ప్రసంగంలో పొందుపరుస్తామన్నారు. అవగాహన లేని వాళ్లు మంత్రులుగా చేశామని చెప్పుకోవడానికి అర్హత ఉందా? అని తాను అడుగుతున్నానని ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నాటి మంత్రివర్గం ఆమోదం లేకుండానే గవర్నర్ ప్రసంగం ఉందా అని ప్రశ్నించారు. 'వాళ్లకు గవర్నర్ వ్యవస్థపై నమ్మకం లేదు. మహిళా గవర్నర్‌ను అవమానించారు. ఆ తప్పు మేం చేయం. గవర్నర్ వ్యవస్థను గౌరవించే బాధ్యత మాది' అని అన్నారు. గవర్నర్ ప్రసంగంలో సూచనలు చేస్తే ప్రభుత్వం స్వీకరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## అబద్ధాల ప్రాతిపదికన

# ప్రభుత్వాన్ని నడపం

- రాష్ట్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా పని
- సహేతుకమైన సలహాలను స్వీకరిస్తా
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి



**టి మీడియా, మార్చి 15, హైద్రబాద్ బ్యూరో:**

ప్రజా ప్రతినిధుల సూచనలు, సలహాలు తీసుకుంటూ ప్రజల మన్ననలు పొందే విధంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగుల ప్రయోజనాలను వారి సీనియారిటీ ప్రకారం ఏడాదిలోగా వంద శాతం చెల్లిస్తామని చెప్పారు. ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలన ప్రాధాన్యతతో ముందుకు వెళుతోందని, అందుకు ప్రజా ప్రతినిధులతో పాటు ఉద్యోగులు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ చేసిన ప్రసంగంపై రెండు రోజులుగా సాగిన చర్చకు శాసనమండలి, శాసనసభల్లో ముఖ్యమంత్రి సుదీర్ఘంగా సమాధానం ఇచ్చారు. ప్రభుత్వానికి వచ్చే సహేతుకమైన సలహాలను తప్పకుండా స్వీకరిస్తామని చెప్పారు. వాస్తవాలను వివరిస్తూ పారదర్శకంగా ప్రజలకు ప్రభుత్వం జవాబుదారిగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. గడిచిన 15 నెలలుగా ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాల ప్రాతిపదికగానే ఆయా అంశాలను గవర్నర్ ప్రసంగంలో చేర్చాం. గవర్నర్ ప్రసంగంపై సభలో వచ్చే సూచనలు, సలహాలను బడ్జెట్‌లో ప్రతిబింబించే ప్రయత్నం చేస్తాం. అబద్ధాల ప్రాతిపదికన ప్రభుత్వాన్ని నడుపదలుచుకోలేదు. ప్రజలకు మేలు జరగాలన్నదే ప్రభుత్వ ఆలోచన" అని ఉద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా, పెట్టుబడులను తెచ్చి, వీలైనంత మేరకు సంక్షేమం, అభివృద్ధి చేస్తూ, పారదర్శక పరిపాలనను తీసుకురావాలన్న తాపత్రయంతో ఆలోచనలు చేస్తున్నాం. రాష్ట్రానికి ఉన్న అప్పులు, ఆదాయ వివరాలను తెలియజేస్తూ, ఆదాయ వనరులను పెంచుకోవడానికి ఉన్న అన్ని మార్గాలను అన్వేషిస్తూ పనిచేస్తున్నామని చెప్పారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఎంత చిత్తశుద్ధితో చేశామన్నది చెప్పారు. బీసీ కులగణన అవసరం, ఆవశ్యకత, జరిగిన తీరును సమగ్రంగా వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఒక ప్రాతిపదిక కావాలని, అందుకోసం చిత్తశుద్ధితో కులగణన చేశామని వివరించారు. బీసీ సబ్ ప్లాన్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తాం. తెలంగాణలో వ్యవసాయ కుటుంబాలను ఆదుకోవాలన్న లక్ష్యంతోనే రైతులను రుణ విముక్తులను చేయాలని రెండు లక్షల రుణ మాఫీ చేశాం. అలాగే, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పంట కొనుగోలు, సన్నవడ్లకు బోనస్, రైతాంగ సమస్యల పరిష్కారానికి రైతు కమిషన్ ఏర్పాటు వంటి రైతులకు తోడ్పాటును అందించే కార్యక్రమాలను సోదాహరణగా వివరించారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం చేసిన చర్యలపై చర్చకుసిద్ధంగాఉన్నామన్నారు. విభజన తర్వాత రాష్ట్ర నీటి వాటా సాధనకు ఎలాంటి ప్రయత్నాలు చేసిందీ వివరించారు. తెలంగాణకు న్యాయబద్ధంగా దక్కాల్సిన నీటి వాటా కోసం చేస్తున్న ప్రయత్నాలు, పోరాటాలను తెలిపారు. గత పదేళ్ల కాలంలో నీటి కేటాయింపుల విషయంలో తెలంగాణ వాటా దక్కించుకోవడంలో ఎలా విఫలమైందీ ప్రాజెక్టుల వారిగా ముఖ్యమంత్రి వివరించారు. మహిళల సాధికారత కోసం చేపట్టిన పనుల ఒక్కొక్కటిగా సమగ్రంగా వివరించారు. అలాగే గత పదేండ్లలో విద్యా రంగ పరిస్థితులను విడమరుస్తూ, విద్యా రంగ అభివృద్ధికి 15 నెలలుగా ప్రజాప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను సభముందు ఆవిష్కరించారు. పదేళ్లుగా నిర్వీర్యంచేసిన యూనివర్సిటీలను తిరిగి జీవం పోయడానికి చేసిన ప్రయత్నాలను చెప్పారు. విద్యార్థుల్లో నైపుణ్యం కొరవడి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించని పరిస్థితులను అధ్యయనం చేసి సాంకేతిక నైపుణ్యం పెంచాలన్న ఉద్దేశంతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ స్థాపన, క్రీడాభివృద్ధికి ప్రత్యేకంగా యూనివర్సిటీ స్థాపన, క్రీడాభివృద్ధికి ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా దేశాలతో ఒప్పందాలు, దశాబ్దాలుగా మూస పద్ధతిలో నడుస్తున్న ఐటీఐలను ఆధునిక సాంకేతికత జోడించి ఏటీసీలుగా మార్చుతున్న విధానాలను తెలియజేశారు. ఉద్యోగ నియామకాల విషయంలో పదేళ్లలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతిష్ట దిగజారిందని చెబుతూ దాని ప్రతిష్టను కాపాడటానికి తీసుకున్న చర్యలను తెలియజేశారు. పేపర్ లీకేజీలతో అప్రతిష్టపాలైన పరిస్థితి నుంచి ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తూ పోటీ పరీక్షలను నిర్వహిస్తూ, ప్రజాప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో 57 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిన చరిత్ర దేశంలో ఏ రాష్ట్రానికి లేదన్నారు. తెలంగాణ నిరుద్యోగ రేటు కూడా తగ్గిందని గణాంకాలు వివరించారు. విద్యా రంగాన్ని పట్టించుకోని కారణంగా గత పదేండ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు తగ్గిపోయిందని, ఆ పరిస్థితిని చక్కదిద్దడానికి డీఎస్సీ నిర్వహించి 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయడం, పదోన్నతులు కల్పించడం, బదిలీల ప్రక్రియ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. పాఠశాలలను మెరుగుపరచడానికి అవసరమైతే చట్ట సభల్లో ప్రత్యేకంగా చర్చ చేసి అవసరమైన చర్యలను తీసుకుందామని అన్నారు.

పూర్తి నిర్లక్ష్యంలోకి నెట్టబడిన గురుకులాల్లో ఏండ్ల కొద్ది పెంచని డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచామని చెప్పారు. నిరంతరం రాష్ట్ర రక్షణలో నిమగ్నమవుతున్న పోలీసు కుటుంబాల పిల్లల కోసం సైనిక్ స్కూల్ తరహాలో ప్రత్యేక స్కూల్‌ను ప్రారంభించడం వంటి అనేక చర్యలను వివరించారు. రాష్ట్రం కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తుందని, దేశ ప్రధానమంత్రి తో సహా ఢిల్లీ వెళ్లి అనేక మంది కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి రావలసిన ప్రాజెక్టులు, నిధుల గురించి అడిగిన వివరాలను సభ ముందు పెట్టారు. ఏపీ మంత్రులను కలిసిందీ ఏ ఏ ప్రాజెక్టుల కోసం సహకరించాలని కోరిందీ విడమరిచారు. దరాబాద్ చారిత్రాత్మక లాల్ దర్వాజ ఆలయ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక నిధుల నుంచి 20 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. ఇటీవలే ఉస్మానియా ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన విషయాన్ని చెప్పారు. వరంగల్‌కు విమానాశ్రయం సాధించినట్టుగానే ఆదిలాబాద్, రామగుండం, నిజామాబాద్ విమానాశ్రయాల సాధన కోసం కృషి చేస్తామన్నారు.

2022 లో ఉభయ సభల్లో గవర్నర్ గారి ప్రసంగం లేకుండానే బడ్జెట్ సమావేశాలను ప్రారంభించారని, 2023 బడ్జెట్ సమావేశాల సందర్భంగా కూడా అలాంటి ప్రయత్నం జరగ్గా, న్యాయస్థానం జోక్యంతో విధిలేని పరిస్థితిలో గవర్నర్ గారి ప్రసంగానికి అప్పటి ప్రభుత్వం అనుమతినిచ్చిందని గుర్తుచేస్తూ, ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు మంచిది కాదన్నారు. రాజ్యాంగ సంస్థలైన కేంద్రం, గవర్నర్, న్యాయ వ్యవస్థ, ఎన్నికల వ్యవస్థ... రాష్ట్రాలు అన్నింటితో సత్సంబంధాలను ఏర్పాటు చేసుకుని వ్యవస్థలను గౌరవించుకోవాలని చెప్పారు. ప్రజాస్వామిక సంప్రదాయాలకు కట్టుబడి తమ ప్రభుత్వం నిర్వహిస్తున్న శాసనసభ సమావేశాల్లో సూచనలు, సలహాలు ఇచ్చిన సభ్యులందరికీ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## జర్నలిస్టు ముసుగులో వారిని

# గుడ్డలూడదీసి రోడ్ల మీద తిప్పిస్తా

### సీఎం రేవంత్ రెడ్డి



**టి మీడియా, మార్చి 15,హైదరాబాద్:**

సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా పోస్టులు పెడితే చూస్తూ.. ఊరుకోనని,సీఎం రేవంత్ రెడ్డి, స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.ప్రజా జీవితంలో ఉన్నందు న ఓపిక పడుతున్నానని ఆయన అన్నారు. పెయిడ్ ఆర్టిస్టులతో తిట్టించి సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కేసులు పెడతారని ఆయన హెచ్చరించారు. ఎవరి పడితే వాళ్ళు ఛానల్ పెట్టుకుని ఇష్టాను రాజ్యాంగ మాట్లాడితే వాళ్లు జర్నలిస్టులు అవుతారా? అని ఆయన ప్రశ్నించారు.సోషల్ మీడియాలో హద్దు మీరుతున్న వారిని బట్టలూడదీసి రోడ్లమీద తిప్పిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,హెచ్చరిచారు. జర్నలిస్టు రేవతి,అరెస్టు విషయంలో బీఆర్ఎస్ వైఖరిపై సీఎం మండిపడ్డారు. ఇవాళ సభలో మాట్లాడిన ముఖ్యమంత్రి.. కొందరు పెయిడ్ ఆర్టిస్టులను తెచ్చి పార్టీ ఆఫీస్ లోనే పెట్టి వీడియోలు రికార్డు చేసి వాటిని సోషల్ మీడియాలో పోస్టు పెటితే వాటిపై పోలీసులు కేసు పెట్టి ఇద్దర్ని అరెస్టు చేశారు. దానికి బీఆర్ఎస్ నేతలకు దుఃఖం వస్తుంది. సోషల్ మీడియాలో వాళ్లు పెట్టిన భాష ఓ సారి వినండి. జర్నలిస్టుల ముసుగులో మమ్మల్నీ మా ఇంట్లోని మహిళలపై ఇష్టారీతిలో తిట్టిస్తున్నారని బీఆర్ఎస్ పై ఫైర్ అయ్యారు. ఆ భాష వింటే రక్తం మరుగుతుంది. కుటుంబ సభ్యులను అం తేసి మాటలు అంటుంటే మీరసలు మనుషులేనా? మీకు భార్యా బిడ్డలు, తల్లిదండ్రులు లేరా? మీ అమ్మనో, మీ చెల్లినో, మీ భార్యనో ఈ రకంగా మాట్లాడితే మీరు వింటా రా? అని ప్రశ్నించారు. నా భార్య, బిడ్డను తిటుతుంటే నాకు నొప్పి అవుతుంది. కానీ ఓ ఆడబిడ్డను అవమానిస్తుంటే మీకు నొప్పికాదా? ఏ సంస్కృతి లో ఉన్నారు. ముఖ్య మంత్రిగా చెబుతున్నా.. ఒక్కొక్కరి తోడ్కలు తీస్తా. రాజకీయ జీవితంలో ఉన్నది మేము మమ్మల్ని విమర్శించండి. మా పని తీరుపై ప్రశ్నించండి అన్నారు..ఆ రకమైన భాషను ఆడపిల్లలే రికార్డు చేయించి తమ ప్లాట్ ఫామ్ లపై పోస్టులు చేస్తే ఇది మంచి పద్ధతా అని నిలదీశారు. ఇలాంటి వారు కోర్టులకు వెళ్లి బెయిల్ తెచ్చుకుం టామనుకుంటున్నారేమో అవసరం అయితే చట్టాన్ని సవరిస్తామన్నారు. వీటిని క్షమించే ప్రసక్తే లేదని, ఉక్కుపాతరేస్తామని హెచ్చరించారు.

## ఎక్కడా చెత్త కనిపించొద్దు

### ఎప్పుడైనా వచ్చి తనిఖీ చేస్తా

#### స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర లో పాల్గొన్న సీఎం చంద్రబాబు

**టి మీడియా, మార్చి 15, అమరావతి :**

రాష్ట్రాన్ని వైఎస్సార్సీపీ పూర్తిగా విధ్వంసం చేసి వెళ్లిందని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. తాము అభివృద్ధి, సంక్షేమం సుపరిపాలనతో ముందుకెళ్తున్నామని చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులో చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.

మిగతా 3లో..

## మంత్రులుగా చేశామనడానికి అర్హత ఉందా?

### బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్ రెడ్డిఫైర్

**టి మీడియా, మార్చి 15, హైదరాబాద్ బ్యూరో :**

గవర్నర్ ప్రసంగం లేకుండానే 2022 బడ్జెట్ సమావేశాలు ప్రారంభించారని, 2023లోనూ గవర్నర్ ప్రసంగం లేకుండానే బడ్జెట్ సమావేశాలు ప్రారంభించాలనుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కోర్టు కఠినంగా వ్యవహరించడంతో గవర్నర్ ప్రసంగానికి గత ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితోనే వ్యవస్థలు ఏర్పడ్డాయని, వాటిని మనం గౌరవించాలని పేర్కొన్నారు. ప్రభుత్వాలు వ్యక్తుల ఆస్తులు కాదని, బలహీన వర్గాలకు చెందిన మహిళా గవర్నర్‌ను గత ప్రభుత్వం అవహేళన చేసిందని మండిపడ్డారు.

మిగతా 3లో..

## కేసీఆర్ వర్క్ ఫ్రమ్ హెూమా..?

### వర్క్ ఫ్రమ్ ఫామ్‌హౌసా ..?

### రూ.57 లక్షల జీతం తీసుకున్నరు

**టి మీడియా, మార్చి 15,హైదరాబాద్:**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై తెలంగాణ శాసన మండలిలో సీఎం రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. కేసీఆర్ వర్క్ ఫ్రమ్ హెూమ్ చేస్తున్నారా? లేక వర్క్ ఫ్రమ్ ఫామ్‌హౌసా? అంటూ ఎద్దేవా చేశారు. 15 నెలలుగా అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా జీతభత్యాలు పొందుతున్నారని రేవంత్ రెడ్డి ఆగ్రహించారు. ఎమ్మెల్యేగా కేసీఆర్ ఇప్పటివరకూ రూ.57 లక్షల జీతం తీసుకుని కేవలం రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని మండిపడ్డారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.."కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని, అసెంబ్లీకి రావాలని కోరుతున్నా.

మిగతా 3లో..

## మాజీ ఎంపీ 12 ఏళ్లపాటు సామాజిక బహిష్కరణ

- ఆమెతో వివాహమే కారణం

**టి మీడియా, మార్చి 15,నబరంగ్‌పూర్ :**

ప్రేమ పెళ్లి చేసుకున్నందుకు ఓ మాజీ ఎంపీకి సామాజిక బహిష్కరణ తప్పలేదు. గిరిజనేతర మహిళను వివాహం చేసుకున్నారనే కారణంతో ఒడిశాలోని నబరంగ్?పుర్ మాజీ ఎంపీ, బీజేడీ నేత ప్రదీప్ మాఝీని తమ సంఘం నుంచి బహిష్కరించారు. ఇటీవల పెళ్లి చేసుకున్న ఎంపీ ప్రదీప్?పై ఆగ్రహించిన గిరిజన భత్ర సమాజ్ కేంద్ర కమిటీ ఈ నిర్ణయం తీసుకుంది.

**అసలేం జరిగిందంటే?**

ప్రదీప్ మాఝీ కేంద్రపారా జిల్లాకు చెందిన సంగీతా సాహును మార్చి 12న గోవాలోని కేడినా హౌస్‌లో వివాహం చేసుకున్నారు. ప్రదీప్ మాఝీ గిరిజనుడు కాగా, సంగీతా సాహు గిరిజనేతర మహిళ. ప్రదీప్, గిరిజన అమ్మాయిని కాకుండా వేరే వాళ్లని పెళ్లి చేసుకోవడాన్ని గిరిజన భత్ర సమాజ్ వ్యతిరేకించింది. ఈ వివాహం గిరిజన సమాజం పట్ల ద్వేషాన్ని పెంచిందని ఆరోపించింది. ప్రదీప్ పెళ్లి భారతీయ వాళ్ల సమాజాన్ని బాధ పెట్టిందని విమర్శించింది. ఈ క్రమంలో ప్రదీప్ సహా ఆయన కుటుంబాన్ని తమ కులం నుంచి 12 ఏళ్లపాటు బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది.



**12 ఏళ్లపాటు సామాజిక బహిష్కరణ**

నబరంగ్‌పుర్ జిల్లాలోని దబుగా బ్లాక్‌లోని ధమ్నాగూడలో గిరిజన భత్ర సమాజ్ కేంద్ర కమిటీ సమావేశమైంది. ఈ భేటీలో బీజేడీ సీనియర్ నాయకుడు ప్రదీప్ మాఝీ వివాహం గురించి చర్చించారు. ప్రదీప్, ఆయన కుటుంబంలో కొందరు గిరిజనేతర వ్యక్తులను వివాహం చేసుకున్నారని నిర్ధరించు కున్నారు. ఆ తర్వాత ప్రదీప్, ఆయన కుటుంబ సభ్యులను 12 ఏళ్లపాటు సామాజిక బహిష్కరణ చేశారు. "మాజీ ఎంపీ ప్రదీప్ మాఝీ గిరిజనేతర మహిళను వివాహం చేసుకున్నారు. అందుకే ఆయన్ను సంఘం నుంచి బహిష్కరించాం. ప్రదీప్, ఆయన కుటుంబాన్ని 12 ఏళ్ల పాటు మా సంఘం నుంచి బహిష్కరించాం" అని సొసైటీ అధ్యక్షుడు టికాచంద్ తెలిపారు. తమ కుటుంబంపై బహిష్కరణ వేటు గురించి మీడియా ద్వారా తెలుసుకున్నామని ప్రదీప్ సోదరుడు ప్రసన్న తెలిపారు. భత్ర సొసైటీ నుంచి తమకు ఎటువంటి సమాచారం అందలేదని చెప్పారు. అవసరమైతే తాము సొసైటీ ఇచ్చిన తీర్పునకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. ఈ విషయంపై సొసైటీ సభ్యులతో చర్చలు జరుపుతామని పేర్కొన్నారు.

## విమానాశ్రయాల తరహాలో రైల్వే స్టేషన్

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**టి మీడియా, మార్చి 15, హైదరాబాద్ బ్యూరో :**

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వివిధ రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌తో కలిసి బేగంపేట రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైల్వేలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని కిషన్‌రెడ్డి అన్నారు. త్వరలోనే బేగంపేట రైల్వే స్టేషన్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. మరో 10 శాతం పనులు పూర్తి కావాల్సి ఉందని, విమానాశ్రయాల తరహాలో రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.

**ఆ రైల్వేస్టేషన్‌లో అందరూ మహిళలే**

రూ.26.55 కోట్లతో మొదటి విడత పనులు జరుగుతున్నాయని, మరో రూ.12 కోట్లతో రెండో విడత పనులు పూర్తి చేస్తామని కిషన్ రెడ్డి అన్నారు. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా దశల వారీగా అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఒకప్పుడు రైల్వేస్టేషన్‌కు వస్తే ముక్కు మూసుకొని రావాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రధాని నరేంద్ర మోదీ స్వచ్ఛభారత్ ద్వారా స్వచ్ఛ రైల్వేస్టేషన్ పేరుతో వినూత్న మార్పులను తీసుకొచ్చారని గుర్తు చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్‌ని కూడా అధునాతనంగా నిర్మించుకొని ప్రారంభించు కున్నామని, బేగంపేట రైల్వేస్టేషన్‌లో అందరూ మహిళలే ఉద్యోగులు ఉండేలా చూస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి విధానాలే ఇప్పటికీ కొనసాగుతున్నాయి త్రిభాషా విధానం దేశంలో కొత్తతి ఏమీ కాదని, కేంద్ర ప్రభుత్వం బలవంతంగా తమపై హిందీ రుద్దుతోందని దుష్ప్రచారం చేస్తున్నారని కిషన్?రెడ్డి పేర్కొన్నారు. ఏ ఒక్కరిపై కూడా బలవంతంగా హిందీని రుద్దే ప్రయత్నం చేయలేదని, ఏ భాష కావాలంటే అందులో చదువుకునే అవకాశం ఉందని తెలిపారు. తమిళ భాషలో తీసిన సినిమాలు హిందీలో డబ్ చేసి రూ.కోట్లు లాభాలను నిర్మాతలు పొందుతున్నారని, వాళ్లకా లాభాలు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. భాష పేరుతో దేశాన్ని విభజించాలని చూడటం సరికాదని అన్నారు. సీఎంగా స్టాలిన్ ఏం చేశాడో చెప్పి తమిళనాడు ప్రజల్ని ఓట్లు అడగాలని కోరారు. ఆయనేం చేయలేదు కాబట్టే భాష పేరు మీద దుష్ప్రచారం చేస్తూ ఎన్నికలు దాటేయాలని చూస్తున్నారని అన్నారు. పునర్విభజనకు సంబంధించి 2009 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి విధానాలే ఇప్పటికీ కొనసాగుతున్నాయని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై కొత్త విధానం రాలేదని, డీ లిమిటేషన్ చేస్తే సీట్లు తగ్గుతాయనేది దుష్ప్రచారం మాత్రమేనని అన్నారు.

# చీపురు, చెత్తబుట్ట పట్టిన నారా లోకేశ్

- పారిశుద్ధ్య కార్మికుడితో కబుర్లు



**టి మీడియా, మార్చి 15,మంగళగిరి :**
మంగళగిరిలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. స్థానిక పార్కులో చెత్తను మంత్రి ఊడ్చారు. కార్మికులతో పాటు చీపురు, చెత్తబుట్ట పట్టిన లోకేశ్, వారితో మాట్లాడుతూ ఆయా పరిసరాలను శుభ్రం చేశారు. పారిశుద్ధ్య కార్మికుడు ఎమ్. నాగార్జునతో మంత్రి లోకేశ్? మమేకమయ్యారు. అతని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఏ ఊరు, ఎక్కడ పని చేస్తున్నారని మంత్రి ప్రశ్నించగా, తాను మంగళగిరి 16వ వార్డులో నివాసం ఉంటున్నానని, 15 ఏళ్ల నుంచి పారిశుద్ధ్య కార్మికుడిగా పని చేస్తున్నానని అతడు తెలిపాడు. ఎంతమంది పిల్లలు, ఎక్కడ చదువుతున్నారని అడగగా తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, అమ్మాయి పదో తరగతి, అబ్బాయి తొమ్మిదో తరగతి చదువుతున్నారని, ఇద్దరినీ ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలలో చదివిస్తున్నానని చెప్పాడు.ప్రభుత్వ పాఠశాలలో చదువు బాగుందని, మధ్యాహ్న భోజనం కూడా బాగా పెడుతున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలను ఇంకా మెరుగుపర్చాల్సి ఉందని, మధ్యాహ్న భోజన పథకంలో మెనూ కూడా మార్చామని మంత్రి చెప్పారు. పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన సామగ్రి ఏ విధంగా ఉందని, చెత్తకుండీలు ఉన్నాయా అని అడగగా, చేతికి వేసుకునే గ్లోవ్స్ మరింత మందంగా ఉండాలని సూచించారు. ఎకో పార్క్?లో ఇంకా ఏమేం చేస్తే బాగుంటుందని మంత్రి అడగగా, ప్రతి ఆదివారం పిల్లలు పెద్దఎత్తున పార్క్?కు వస్తున్నారని, వాకర్స్ ఆనందంగా ఉన్నారని సమాధానం ఇచ్చారు.పిల్లలు బాగా చదవాలని, వారు ఎదిగేలోగా మంగళగిరి బాగా అభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు. పారిశుద్ధ్య కార్మికులు ప్రజలంతా నిద్రకు ఉపక్రమించి తర్వాత వారు మేల్కొని పరిసరాలను పరిశుభ్రంగా మారుస్తారని మంత్రి ప్రశంసించారు. మంగళగిరిని పరిశుభ్రంగా మార్చారని కొనియాడారు. మంగళగిరి ఎకో పార్క్ బాగుందని, మరింతగా అభివృద్ధి చేస్తామని మంత్రి లోకేశ్ చెప్పారు. పారిశుద్ధ్యం, పరిశుభ్రత పట్ల ప్రజల్లో మార్పు రావాలని. అందుకే కూటమి ప్రభుత్వం ప్రతి నెలా 3వ శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు.స్వచ్ఛతలో మంగళగిరిని ఆదర్శ కార్పొరేషన్?గా తీర్చిదిద్దుతామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు కూడా బాధ్యత పెడితే పారిశుద్ధ్య కార్మికుల కష్టాలు తెలుస్తాయని, అప్పుడు రోడ్లపై ఇష్టానుసారంగా చెత్త వేయరని లోకేశ్ అన్నారు. ఇతర దేశాలకు వెళ్లినప్పుడు ఎక్కడా చెత్తవేయమని, ఇక్కడ మాత్రమే ఇష్టానుసారంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలని స్పష్టం చేశారు. ముఖాముఖి అనంతరం పారిశుద్ధ్య కార్మికుడు నాగార్జునను మంత్రి శాలువాతో ఘనంగా సత్కరించారు. అంతకు ముందు ఎకో పార్క్?లో వాకింగ్ చేసే మంగళగిరివాసులకు సొంత నిధులు రూ.5 లక్షలు వెచ్చించి ఉచిత ప్రవేశం కల్పించిన మంత్రి నారా లోకేశ్‌ను నేచర్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



**పారిశుద్ధ్య కార్మికులతో మంత్రి నారా లోకేశ్**

అనంతరం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికులతో మంత్రి నారా లోకేశ్ చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలంతా నిద్రపోయే సమయంలో మీరంతా మేల్కొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతారని మంత్రి కితాబ్ ఇచ్చారు. గడిచిన 10 నెలల్లో పారిశుద్ధ్య నిర్వహణలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని మంత్రి లోకేశ్ చెప్పారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను మంత్రి సత్కరించారు. అందరితో కలిసి ఫొటోలు దిగారు.

# శాసనసభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్

- కేసీఆర్‌పై సీఎం చేసిన వ్యాఖ్యలకు నిరసన

**టి మీడియా, మార్చి 15, హైదరాబాద్ బ్యూరో :**
గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం వినకుండా శాసనసభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసింది. కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా వాకౌట్ చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అధినేతపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వినబోమని అన్నారు. కేసీఆర్ చావును కోరుకునేలా రేవంత్ రెడ్డి మాట్లాడినందుకు ప్రసంగాన్ని బాయ్ కాట్ చేసినట్లు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. సభాపతి అవకాశం ఇచ్చి ఉంటే క్షమాపణ డిమాండ్ చేసే వాళ్లమన్న ఆయన పదేళ్ల పాటు సీఎం, ప్రస్తుత ప్రతిపక్ష నేత చావును కోరుకోవడం ముఖ్యమంత్రికి తగదని అన్నారు.పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడారని బీఆర్ఎస్ నేతలు ఆక్షేపించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు. తెలంగాణ ప్రాజెక్టులు కట్టలేదు కావునే 299 టీఎంసీల నీరు తాత్కాలికంగా కేటాయించారని, ప్రాజెక్టులు కట్టని కాంగ్రెస్‌దే ఈ పాపం అని మండిపడ్డారు. రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ వెళ్లి ఈ ఏడాదికి కూడా ఎందుకు అంగీకరించారని హరీశ్ రావు ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు, పులిచింతలపై తాము మంత్రి పదవులకు రాజీనామా చేశామని, ఉత్తమ్ కుమార్ రెడ్డి పదవుల కోసం పెదవులు మూసుకున్నారని మండిపడ్డారు.

**చంద్రబాబుతో ఉత్తమ్ దంపతులు భోజనం**

పోతిరెడ్డిపాడు కోసం 40 రోజులు అసెంబ్లీకి స్తంభింప చేశామని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ నుంచి కేవలం పీజేఆర్ మాత్రమే మాట్లాడారని గుర్తు చేశారు. తెలంగాణకు ద్రోహం చేసిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంత్రి అయ్యారని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై ఎన్‌జీటీకి వెళ్లి స్టే తీసుకొచ్చినట్లు మాజీ మంత్రి చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబును ఉత్తమ్ దంపతులు కలిసి భోజనం చేశారన్నారు. ఆ తర్వాత శ్రీశైలం మొత్తం ఖాళీ అయ్యే వరకు ద్రోహం చేసింది ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు.

**మంత్రి ఉత్తమ్‌ది ద్రోహ చరిత్ర**

మంత్రి ఉత్తమ్‌ది ద్రోహ చరిత్ర, తమది త్యాగ చరిత్ర అని హరీశ్‌రావు తెలిపారు. కృష్ణా బేసిన్‌లో పంటలు ఎండడానికి కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం కారణమని ఆరోపించారు. ప్రభుత్వం, ఉత్తమ్ చేతగాని తనం వల్లే పంటలు ఎండుతున్నాయని చెప్పారు. కేసీఆర్ కట్టిన సీతారామ ప్రాజెక్టు వల్ల ఖమ్మంలో పంటలకు నీరు అందుతుందన్నారు. హుజూర్‌నగర్ పొలాలు ముంపునకు గురి చేసి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పులిచింతల పూర్తి చేయించారని, పులిచింతల వల్ల తెలంగాణకు నష్టం తప్ప లాభం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు.



# పాఠశాలల్లో వసతులు కల్పించడంలో దృష్టి పెట్టాలి

- మంత్రి జూపల్లికి అఖిలపక్ష ఐక్యవేదిక విన్నపం



**టీ మీడియా, మార్చి 15, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంలో దృష్టి పెట్టండి. లక్షల కోట్ల అప్పులలో కనీసం వెయ్యికోట్ల పెడితే విద్యార్థులకు మేలు అవుతుంది కదా జిల్లాకు కూత వేటు దూరంలో ఉన్న దావాజిపల్లి ప్రైమరీ స్కూల్ పై చిన్న చూపేలా? మంత్రి జూపల్లి కి అఖిలపక్ష ఐక్యవేదిక విన్నపం. శినివారం పానుగల్ మండలంలోని దావాజిపల్లి గ్రామ ప్రజల, విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు దావాజిపల్లి లోని ప్రైమరీ స్కూల్ ను అఖిలపక్ష ఐక్యవేదిక సందర్శించడం జరిగింది. అక్కడ విద్యార్థులకు సరైన భవనం లేక , ఉన్న భవనానికి కాంపౌండ్ వాల్ లేక విద్యార్థులు ఇబ్బంది పడుతూ ఉన్నారని, అలాగే విద్యార్థులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలకు కోరుతున్నారని, జిల్లాలోని ప్రాథమిక పాఠశాలలు కూడా ఇదేవిధంగా ఉండి, విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, కొన్ని స్కూళ్లలో సరైన రూములు లేక ఆరు బయట కూర్చుంటున్నారని, ప్రభుత్వం అనవసరమైన ఖర్చులు తగ్గించి విద్యార్థులకు, వైద్యానికి ఖర్చు చేయాలని ఈ సందర్భంగా ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నదని, స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు , జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి వీటిపై శ్రద్ధ వహించి విద్యార్థులకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, బిసి జిల్లా సంఘం నేత గౌనికాడి యాదయ్య, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, బొడ్డుపల్లి సతీష్, గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# నమ్మించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిట్ట

- కొమ్ము చెన్నకేశవులు మాదిగ

**టీ మీడియా, మార్చి 15, వనపర్తి బ్యూరో :**
ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు అయ్యేంత వరకు ఉద్యోగ నియామకాలు ఆపాలి.మాట మీద నిలబడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి అనార్హులు అని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులుకొమ్ము చెన్నకేశవులు మాదిగ అన్నారు.పట్టణ దళిత నేతలు ఎస్సీ వర్గీకరణ నిరసన దీక్షకు మద్దతు తెలుపుతూ దీక్షను పూల దండాలు ఐదవ రోజుకు చేరిన నిరసన దీక్ష ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ద్యారపోగు రవి ప్రసాద్ ,ఆంజనేయులు ,పరంజ్యోతి , రమేష్ గౌడ్ బిఆర్ఎస్ప్రధానకార్యదర్శి,సుబ్రహ్మణ్యం, బాబురావు ,బొల్లి ఎర్ర నాగులు, బాలస్వామి ,వెల్టూరు పట్నం సత్యాన్న,మంద పరశురాములు ,కొమ్ము రాములు ,వడ్డేమాన్ రవి,బిఆర్ఎస్ గోపాల్పేట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు డి నాగరాజు, జిల్లా నాయకులు యాది , అడ్డాకుల అమృత రాజు , ఎమ్మార్పీఎస్ వనపర్తి మండల ప్రధాన కార్యదర్శి కార్యకర్తలు పాల్గొన్నారు.



# సురవరం ప్రతాపరెడ్డి పార్కును సంరక్షించాలి

**టీ మీడియా, మార్చి 15, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి వనపర్తి పట్టణములో అన్ని పార్కుల మీద ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేసి పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించారు. అందులో భాగంగానే వనపర్తి మొట్టమొదటి శాసనసభ్యులు సురవరం ప్రతాపరెడ్డి జ్ఞాపకార్థం 22వ వార్డ్(ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రక్కన ) తన కూతురు సింగిరెడ్డి, ప్రత్యూష సహకారముతో సెప్టెంబర్ 9.2020రోజు విగ్రహ ఆవిష్కరణ జరిపి సుందరంగా పార్కును ఏర్పాటు చేసారు. ఏటువంటి ఆలనా పాలనా లేక మున్సిపల్ సిబ్బంది పర్యవేక్షణ కరువై కళావిహీనంగా తయారైంది. అందులో ఉన్న మొక్కలు నీళ్ళు లేక ఎండిపోయి చెత్తాచెదారంతో నిండిపోయింది.చర్యలు తీసుకోవాలని శనివారం వనపర్తి మున్సిపల్ కమిషనర్ కు బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు.ఈ పార్కును అభివృద్ధి చేయడం వల్ల పక్కనే ఉన్న బస్ స్టాఫ్ ప్రయాణికులు సేదతీరడానికి అవకాశం ఉంటుంది.కాబట్టి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నందిమల్ల.అశోక్ జిల్లా మీడియా కన్వనర్, యుగంధర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.



# బకాయిలు ఉన్న వారి వద్దకు మున్సిపల్ కమిషనర్

**టీ మీడియా, మార్చి 15, మేడ్చల్:**
శనివారం రోజు ఆస్తి పన్ను వసూల్లో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఎం వెంకటేశ్వర్ నాయక్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డు ల యందు ఆస్తి పన్ను వసూలు పరిశీలించినారు, ముఖ్యంగా మొండి బకాయిలు ఉన్న వారి వద్దకు వెళ్లి ఆస్తి పన్ను చెల్లించాలని సూచించారు, ఎవరైనా పెండింగ్ బకాయలు ఉండి ఆస్తి పన్ను చెల్లించకపోయినచో వారిపైన మున్సిపల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోబడునని సూచించినారు, గృహ యాజమాన్యదారులందరూ ఆస్తిపన్ను చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు, అదేవిధంగా షాపులు హోటల్లు రెస్టారెంట్లు చికెన్ మటన్ దుకాణాలు, ప్రతి ఒక్కరూ ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించినారు, ఈ కార్యక్రమంలో మేనేజర్ బి లక్ష్మయ్య వార్డ్ ఆఫీసర్స్ బిల్ కలెక్టర్స్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# కోటి 15 లక్షలతో సిసి రోడ్ల మంజూరు

- కూన శ్రీశైలం గౌడ్


**టీ మీడియా, మార్చి 15, మేడ్చల్ :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని రోడ మేస్త్రి నగర్(బి)లో 55 లక్షలతో, సుభాష్ చంద్రబోస్ నగర్(బి)లో 60 లక్షలతో నూతన సిసి రోడ్లు మంజూరైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆయా బస్తీవాసులతో కలిసి సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు.అనంతరం కాలనీవాసులతో కలిసి వారిమంచినీటి,డ్రైనేజ్,శానిటైజింగ్ సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కొబ్బరికాయలకే పరిమితమైన పనులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకున్నాయి అన్నారు.నియోజకవర్గంలో ఆయా కాలనీలలో ఉన్న మంచినీటి, డ్రైనేజీ,శానిటైజింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మన ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారి చొరువతో పొదుపుల్లాపూర్ నియోజక వర్గం గణనీయంగా అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి,ఆరిఫ్, జాంగిర్ హుస్సేన్,ఆంజనేయులు,నవీన్, బలరాం, యాదగిరి, కొండయ్య, గుండమ్మ,చాంద్ భాయ్,హైదర్, బస్తీ వాసులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# ఉపాధ్యాయునికి సన్మానం

- సరికొత్త ఒరవడికి శ్రీకారం



**టీ మీడియా, మార్చి 15, వనపర్తి బ్యూరో :**
జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ మండలం, ప్రాథమికోన్నత పాఠశాల ,వేణి సోంపూర్ లో టీచర్ గా పనిచేస్తున్న ఖాజా మొహియుద్దీన్ స్కూల్ అసిస్టెంట్ మే 31 నాడు పదవి విరమణ చెందనున్నారు. వారి పెన్షన్ ప్రతిపాదనలు అకౌంటెంట్ జనరల్, హైదరాబాద్ కార్యాలయానికి పంపుతూ రాములు దయాళ్, మండల విద్యాశాఖ అధికారి, వినూత్న ఆలోచనతో సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి,మూడు నెలల ముందే పెన్షన్ పేపర్లు సంతకాలు చేసి, వాటిని హైదరాబాద్ కు పంపిన రోజే ఉపాధ్యాయునికి గౌరవ సూచకంగా ఘనంగా సన్మానం చేశారు.ఉద్యోగ జీవితంలో పదవి విరమణ సందర్భంగా పెన్షన్ పేపర్స్ ను అకౌంటెంట్ జనరల్ కార్యాలయానికి పంపడము అత్యంత ముఖ్యమైన ఘట్టం.తన మొత్తం సర్వీస్ లో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని, కష్ట నష్టాలను భరించి, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయునికి గౌరవ సూచకంగా పదవి విరమణ రోజు సన్మానం చేయడం, ఆనవాయితీ. కానీ,అయిజ మండల విద్యాశాఖ అధికారి, రాములుదయాళ్ వినూత్న ఆలోచన వల్ల ,ఎంతో శ్రమతో అంకితభావంతో తన పదవీకాలంలో ఎందరో విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్ది, సక్రమంగా తన విధి నిర్వహణ చేసిన ఖాజా మొహియుద్దీన్ సేవా భావాన్ని గుర్తించి పెన్షన్ ప్రతిపాదనలు పంపిన రోజే అయిజ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఘనంగా సన్మానించి, సత్కరించి అభినందించారు. ఈ విధంగా ఉపాధ్యాయుల సేవలను గుర్తించిపదవి విరమణ పత్రాలు సమర్పించేటప్పుడే సన్మానం చేయడం అన్నది సరికొత్త ఆలోచన అసలు జిల్లాలో ఇలాంటి కార్యక్రమం ఇదే మొదటిసారి కావచ్చు.ఈ సందర్భంగా టీచర్ ఖాజా మొహియుద్దీన్ మాట్లాడుతూ పెన్షన్ ప్రతిపాదనలు పంపుతున్న రోజే సన్మానం చేసి, పెన్షన్ పేపర్లు చేతిలో పెట్టి అత్యంత గౌరవ భావంతో సన్మానించి నందుకు మండల విద్యాశాఖ అధికారి శ్రీరాములు దయాళ్ కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్థిక సౌలభ్యాల, సత్వర మంజూరుకై సహాయ సహకారాలు అందించిన రాములు దయాళ్ కి రుణపడి ఉంటానని , ధన్యవాదాలు తెలిపారు. భతన పెన్షన్ ప్రతిపాదనలు తయారు చేసిన అతీఖ్ అహ్మద్, రిటైర్డు హెడ్ మాస్టర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇలాగే ఇతర అధికారులు కూడా, పదవీ విరమణ పొందనున్న ఉద్యోగులకు సహాయం చేయాలని కోరారు. అత్యంత ఆనంద భరితంగా, ఉల్లాసంగా సాగిన ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ. రాములు దయాళ్ , పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.




# గ్రామీణ ప్రజలకు మందులు పంపిణీ


**టీ మీడియా, మార్చి 15, వనపర్తి బ్యూరో :**
వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామంలో క్షయ వ్యాధులకు, ఆయాసం, ఉబ్బసం సంబంధించిన వ్యాధులకు గ్రామంలో ఎక్సరే, టెస్టులు చేయడం జరిగినది. కడుకుంట్ల , మెంటేపల్లి, కిష్టగిరి గ్రామాలకు చెందిన దాదాపు 90 మందికి టెస్టులు చేయగా ఐదు మందికి పాజిటివ్ రావడం జరిగినది. వారికి టాబ్లెట్, మందులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో జి చంద్రకళ సిహెచ్ఓ, టి జయప్రద, సూపర్వైజర్ ,బి విద్యావతి ఎఎన్ఎం, లక్ష్మీనారాయణ రేడియోగ్రాఫర్, కాజా రేడియో గ్రాఫర్, సురేందర్ గౌడ్, గ్రామ ఆశా కార్యకర్తలు సుమిత్ర ,సునీత, సువర్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంఘసేవకర్త జిందే దశరథ్ రావు మృతి

**టీ మీడియా ,మార్చి 15, ఆత్మకూరు :**



ప్రముఖ సంఘ సేవకర్త, వ్యాపారవేత్త, స్వకుళ సాలి సమాజ్ రాష్ట్ర నాయకుడు జిందే దశరథ రావు మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాన్ని తెలిపారు. ఆత్మకూరు పట్టణంలో 50 ఏళ్ల క్రితం బాబా జనరల్ స్టోర్ ను నెలకొల్పి దినదినాభివృద్ధి గా తాలూకా స్థాయిలో పేరు ప్రతిష్టలను గడించారు. స్వకుళ సాలి సమాజ్ రాష్ట్ర నాయకుడిగా ఎనలేని సేవలను అందించారు. జిందే దశరథ రావుకు ఇద్దరు కుమారులు ముగ్గురు కూతుర్లు ఉన్నారు. శుక్రవారం అర్ధరాత్రి ఆకస్మిక మరణం పొందిన దశరథరావు శనివారం సాయంత్రం కుటుంబ సభ్యులు బంధువు మిత్రులు స్థానికుల ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. జిందె దశరథ రావు మృతి పట్ల పలువురు రాజకీయ పార్టీల ప్రముఖులు స్థానికులు వ్యాపారవేత్తలు సంతాపాన్ని తెలియజేశారు.



# ఉపాధ్యాయులపై సస్పెన్షన్‌ను ఎత్తి వేయాలి

- సందే కార్తీక్ మాదిగ

**టీ మీడియా, మార్చి 15, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా పానగల్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన సంఘటనలపై వివాదం కొనసాగుతోంది. ఇ కొంతమంది ఉపాధ్యాయులపై అన్యాయంగా సస్పెన్షన్ విధించబడిందని విద్యార్థి సంఘాలు, సామాజిక సంస్థలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.ఈ వివాదంపై ఎమ్ఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సందే కార్తీక్ మాదిగ మాట్లాడుతూ పాఠశాలలో జరిగిన సంఘటన వేరు %-% ప్రచారం వేరు. ఉపాధ్యాయుల వాదనలు వినకుండా ఏకపక్షంగా సస్పెన్షన్ విధించడం అన్యాయం" అని పేర్కొన్నారు.

**నిజనిర్ధారణ సంఘం ఏర్పాటు చేయాలి**

ఈ వివాదంపై సమగ్ర విచారణ జరిపి, తక్షణమే నిజనిర్ధారణ సంఘం ఏర్పాటు చేయాలని ఎమ్ఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, బీఎస్ఎఫ్ఐ, ధర్మ సమాజ్ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల కాల్ డేటాను పరిశీలిస్తే ఎవరు విద్యార్థి సంఘాలను రప్పించారో నిజాలు బయట పడతాయని కూడా వారు అభిప్రాయ పడ్డారు.

**క్రమశిక్షణ చర్యలు తప్పా?**

పాఠశాల ఉత్సవం సందర్భంగా ఆడపిల్లల కోసం ప్రత్యేకమైన గది ఏర్పాటు చేసినప్పటికీ, కొంతమంది విద్యార్థులు వ్యతిరేకంగా ప్రవర్తించడం చూసిన ఉపాధ్యాయులు, వారిని మందలించారని తెలుస్తోంది. కానీ, దీన్ని తమ స్వార్థ ప్రయోజనాల కోసం వక్రీకరించి, ఉపాధ్యాయులపై అసత్య ఆరోపణలు చేయడం దుర్మార్గం అని విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు.దళిత ఉపాధ్యాయులను లక్ష్యంగా చేసుకుని, రాజకీయ ప్రయోజనాల కోసం కుట్రపూరితంగా వ్యవహరించడాన్ని తాము సహించబోమని పీడీఎస్‌యూ, బీఎస్ఎఫ్ఐ, ఎమ్ఎస్ఎఫ్, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు హెచ్చరించారు. తక్షణమే సస్పెన్షన్ రద్దు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పవన్ కుమార్, , గంధం లక్ష్మయ్య మాదిగ, కళ్యాణ్, పెరుమాండ్ల రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీను, ఎమ్ఎస్ఎఫ్ నేతలు స్వామి , ఆది ప్రభాస్ , తరుణ్ , వినోద్ , శ్రీను , ధర్మ సమాజ్ పార్టీ నాయకులు అశోక్, బత్తిని రామకృష్ణ, ప్యాట లక్ష్మణ్, ప్యాట జానీ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీలో చేరికలు



**టీ మీడియా,మార్చి 15, గోదావరిఖని :**
తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ (టిఆర్ఎస్ డి)పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్,పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు డా.వాసనపల్లి ఆనంద్ బాబు ఆధ్వర్యంలో శనివారం రామగుండం నియోజకవర్గం డీజేఎఫ్ ప్రెస్ క్లబ్లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ ప్రెస్ మీట్ లో శంకర్ గౌడ్ మాట్లాడుతూ...తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ (టీఆర్ఎస్ డి) చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీని ఆదరించి పార్టీలో పని పనిచేయుటకు ఉత్సాహవంతులైనా యువకులు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.వారిని స్వాగతిస్తున్నామని ప్రెస్ క్లబ్ లో టిఆర్ఎస్ డి పార్టీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడిగా నీలం బిక్షపతి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు గా శెనిగరపు శివ క్రిష్ణ ను నియమించడం జరిగింది.జిల్లా అధ్యక్షులు ఆనంద్ బాబు మాట్లాడుతూ...పార్టీలో కొత్తగా నియమితులైన వారికి స్వాగతం పలుకుతూ టిఆర్ఎస్ డి పార్టీని విస్తృతంగా ప్రజల ముందుకు తీసుకువెళ్లి ఎక్కువ సంఖ్యలో జన సమీకరణ చేయడంలో కష్టపడి శ్రమించాలని కోరారు.అలాగే ఇకముందు కూడా అన్ని విభాగాలకు సంబంధించి కమిటీలు వేయడం జరుగుతుందని ఉత్సాహవంతులు ఎవరున్నా టిఆర్ఎస్ డీలో కి రావాలని పిలుపునిచ్చారు.అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన పార్టీలను ఎండగడుతూ ప్రజల పక్షాన పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్న నాయకులు టిఆర్ఎస్ డి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదునూరి నర్సింగ్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు తోడేటి స్వరూప శంకర్ గౌడ్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రమేష్,పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.శ్రీనివాస్,చిలుముల సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, ఫిబ్రవరి 15, చిన్నంబావి:**



చిన్నంబావి మండలంలోని కొప్పునూరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులుగా, అధికారులుగా, విద్యాశాఖ అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా, తమదైన పాత్ర పోషించి అలరించారు. చక్కటి బోధనోపకరణాలతో తరగతి గదులలో బోధించారు. అధికారులుగా పాఠశాల స్థాయి పర్యవేక్షణలో వివిధ రకాల ప్రశ్నలు వేస్తూ అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు తరగతి గదిలో విద్యార్థులుగా కూర్చుని అభ్యసించే తమ తోటి స్నేహితులు,విద్యార్థులు తమ తరగతి గదులలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించి ఒక కొత్త అనుభూతిని పొందారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా తమదైన స్థాయిలో అత్యున్నతమైన ప్రతిభ కనపరచి, రాణించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేసి, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనుకలి శివరాముడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకొని, క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని, భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటుకు ధీటుగా చదువులు ఉన్నాయని చదువుతోపాటు ఆటాపాటలు, అన్ని రంగాల్లో శిక్షణ ఇస్తామన్నారు. స్వపరిపాలన దినోత్సవంలో ఎంఈఓ గా. నితిన్ హెచ్ఎం లోకేష్, 20 మంది ఉపాధ్యాయులు, పాత్రలు పోషించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం అనుకలి శివ రాముడు, జి మధు, అనూష అంగన్వాడి టీచర్లు తదితరు పాల్గొన్నారు.

# ఇళ్లకు కేంద్రం బ్రేక్

- రీ సర్వేకు ఆదేశం

**టి మీడియా, మార్చి 15, హైదరాబాద్ బ్యూరో :**
ఇందిరమ్మ ఇళ్లకు కేంద్రం బ్రేకుల వేసింది.. తాము రూపొందించిన యాప్ ద్వారా సర్వే నిర్వహించకపోవడంతో రాష్ట్రం పంపిన 23 లక్షల లబ్ధిదారులను తాము గుర్తించబోమంటూ వార్తమానం పంపింది.. కేంద్రం రూపొందించిన గైడ్ లైన్స్ ప్రకారం తిరిగి సర్వే చేసి పంపాలను కోరింది కేంద్రం ..రాష్ట్రంలో పేదల ఇళ్లకు సంబంధించిన ఇందిరమ్మ పథకం అమలు విషయంలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పీఠముడి బిగుసుకుంది. గ్రామీణ ప్రాంత ఇళ్లకోసం అందిన సుమారు 30 లక్షల దరఖాస్తులపై సర్వే చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. 23 లక్షల దరఖాస్తుదారులను అర్హులుగా గుర్తించి, జాబితా సిద్ధం చేసింది. ఆ దరఖాస్తులను కేంద్ర ప్రభుత్వానికి అందజేసింది అయితే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సర్వేను తాము పరిగణనలోకి తీసుకోబోమని.. తాము రూపొందించిన మొబైల్ అప్లికేషన్ ఆధారంగా మళ్లీ సర్వే చేసి వివరాలు అందజేయాలని కేంద్రం తేల్చిచెప్పింది. దీనితో కంగుతినడం రాష్ట్ర ప్రభుత్వం వంతు అయింది. అన్ని లక్షల దరఖాస్తులకు సంబంధించి కేంద్ర యాప్‌తో మళ్లీ సర్వే చేయటం ఇప్పటికిప్పుడు అయ్యే పనికాదు. మరోవైపు ప్రభుత్వం ఇప్పటికే ఇళ్ల




నిర్మాణాన్ని ప్రారంభించింది.. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు అందితే.. లబ్ధిదారులకు మొదటి విడత సొమ్ము అందజేసేందుకు సిద్ధమైంది. అలాంటిది కేంద్రం పెట్టిన మెలికతో గందరగోళం మొదలైంది.

**కేంద్రం నిధుల కోసం..**
దాదాపు పుష్కర కాలం తర్వాత రాష్ట్రంలో మళ్లీ ఇందిరమ్మ పేరుతో పేదల ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో తెలంగాణ పరిధిలో దాదాపు 19 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించారు. ఇప్పుడు వచ్చే నాలుగేళ్లలో దాదాపు 20 లక్షల ఇళ్లను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనిలో వీలైనన్ని నిధులను కేంద్రం నుంచి పొందాలని నిర్ణయించింది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద 20 లక్షల ఇళ్లను మంజూరు చేయాలని కోరింది. ఎన్ని ఇళ్లు మంజూరు చేస్తుందనేది కేంద్రం ఇప్పటివరకు స్పష్టం చేయలేదు. పైగా ఒక్క ఇల్లు కూడా అనర్హుల చేతికి అందకూడదని, కేంద్రం ఖరారు చేసిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, అనర్హులకు ఇళ్లు మంజూరు చేసినట్టు తేలితే నిధులు ఇవ్వబోమని షరతులు పెట్టింది. దీనికి అంగీకరించిన రాష్ట్ర ప్రభుత్వం.. అక్రమాలకు తావు లేకుండా చూడాలని అధికారులను అప్రమత్తం చేసింది. కానీ సర్వే విషయంలోనే ఇప్పుడు చిక్కు వచ్చింది.

**యాప్‌తో సర్వే..**
ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లకోసం ప్రభుత్వానికి దాదాపు 30 లక్షల దరఖాస్తులు అందాయి. కేంద్ర ప్రభుత్వం ఖరారు చేసిన పరిశీలనాంశాల ఆధారంగా అధికార యంత్రాంగం ఇటీవలే దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి.. 23 లక్షల మందిని అర్హులుగా గుర్తించింది. ఇందులో 19.50 లక్షల మంది సొంత జాగా ఉన్నవారుకాగా.. మూడున్నర లక్షల మంది సొంత భూమి లేనివారు. రాష్ట్రం తాజాగా ఈ వివరాలను కేంద్రానికి అందజేసి నిధులు మంజూరు చేయాలని కోరింది. అయితే తాము రూపొందించిన మొబైల్ అప్లికేషన్ ఆధారంగా ఈ సర్వే జరగనందున పరిగణనలోకి తీసుకోబోమని, ఆ మొబైల్ యాప్ ద్వారా మళ్లీ సర్వే చేసి వివరాల జాబితా సమర్పించాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కేంద్రం ప్రామాణికంగా నిర్ధారించిన అంశాలనే పరిగణనలోకి తీసుకుని సర్వే చేశామని, వివరాల్లో ఎలాంటి తేడా ఉండదని.. దీన్ని గుర్తించి ఆ జాబితాను కేంద్ర ప్రభుత్వ యాప్‌తో అనుసంధానించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. అయినా కేంద్రం ససేమిరా అంటున్నట్టు తెలిసింది.దరఖాస్తుల్లో బ్యాంకు ఖాతా, ద్విచక్ర వాహనాలు, పన్ను చెల్లింపు వంటి వివరాలేవీ లేవని, అవి లేకుండా జాబితా తీసుకోబోమని స్పష్టం చేసినట్టు సమాచారం. ఇవి పెద్దగా తేడా చూపే అంశాలు కాదని, ఇళ్లను మంజూరు చేసేనాటికి ఆ వివరాలను కూడా అప్‌లోడ్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ కోరినట్టు తెలిసింది. కేంద్రం సానుకూలంగా స్పందించి నిధులు ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఆశాభావంతో ఉన్నా%ౌ% కేంద్రం నుంచి ఇంకా ఎలాంటి స్పష్టత రాలేదు.

**కేంద్ర నిధులు రాకుంటే పథకం భారమే!**
పట్టణ ప్రాంత ఇళ్లకు కేంద్రం యూనిట్ కాస్ట్‌ను రూ.లక్షన్నరగా ఖరారు చేసింది. దీనితో వీలైనన్ని ఎక్కువ ఇళ్లను పట్టణ ప్రాంత ఖాతా కింద పొందాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అయితే దేశవ్యాప్తంగా మంజూరు చేసే పట్టణ ప్రాంత ఇళ్లలో 4 శాతాన్ని తెలంగాణకు ఇస్తామని కేంద్రం స్పష్టం చేసింది. ఇది చాలా తక్కువని, సంఖ్య మరింత పెంచాలని కేంద్రాన్ని రాష్ట్రం కోరింది. కానీ స్పష్టత రావాల్సి ఉంది. ఇక గ్రామీణ ప్రాంత ఇళ్లకు సంబంధించి యూనిట్ కాస్ట్ రూ.73 వేలుగా ఉంది. ఈ నిధులన్నా పొందుదామంటే కేంద్రం పెట్టిన మెలిక కలవరపెడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించింది. కేంద్రం నుంచి సాయం అందని పక్షంలో మొత్తం నిధులను రాష్ట్రమే భరించాల్సి వస్తుంది. అది పెద్ద భారంగా మారుతుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.




## అభివృద్ధి కార్యక్రమాల్లో పార్లమెంట్ సభ్యురాలు

**టీ మీడియా ,,మార్చి 15, ఆత్మకూరు:**
అమరచింత లో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులతో %దీజ% కాలనీ లో 7 వార్డ్ నందు 2 లక్షలు రూపాయలు ఖర్చు తో హైమాక్స్ లైట్స్, పార్లమెంటులో బోయలను ఎస్టీ లో చేర్చాలని, తన వాణి వినిపించిన డీకే అరుణకు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. నర్వ మండలం నాగిరెడ్డి గ్రామంలో ఐదో లక్షలతో ఆర్వో వాటర్ ప్లాంట్ పనులకు శంకుస్థాపన, అనంతరం ఆత్మకూరు మండలం బాలకృష్ణ పురం గ్రామంలో బీసీ కమిటీ హాల్ ప్రారంభించిన పాలమూర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లక్ష్మీకాంత్ రెడ్డి అమరచింత మండల అధ్యక్షురాలు లావణ్య సీనియర్ నాయకులు మీర్వరాజు, క్యామ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగాన్ని ఖుని చేస్తున్న కాంగ్రెస్

**టీ మీడియా ,మార్చి 15, ఆత్మకూరు :**
ఆత్మకూరు గాంధీ చౌక్ లో కాంగ్రెస్ ప్రభుత్వానికీ వ్యతిరేకంగా ధర్నా కార్యక్రమం, ప్రజల తరఫున శాసనసభలో బీఆర్ఎస్ ఉంటే.. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారనే భయంతో సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పార్టీ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్. కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక వైఖరికి వ్యతిరేకంగా, రేవంత్ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో మండల కేంద్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చిన నేపథ్యంలో మక్తల్ మాజీ శాసనసభ్యుడు చిట్టెం రాంమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు కేంద్రం లో గాంధీ చౌక్ దగ్గర బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించి ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.ఆర్.యెస్ పార్టీ ముఖ్య నాయకులు, మున్సిపల్ మండల నాయకులు విద్యార్థి యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడా చెత్త కనిపించొద్దు

### ఎప్పుడైనా వచ్చి తనిఖీ చేస్తా

### స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర లో పాల్గొన్నసీఎం చంద్రబాబు

**టి మీడియా, మార్చి 15, అమరావతి :**
రాష్ట్రాన్ని వైఎస్సార్సీపీ పూర్తిగా విధ్వంసం చేసి వెళ్లిందని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. తాము అభివృద్ధి, సంక్షేమం సుపరిపాలనతో ముందుకెళ్తున్నామని చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులో చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఎప్పుడైనా ప్రజల్లో తిరిగారా? ప్రజల్లోకి వస్తే పరదాలు కట్టుకుని వచ్చేవారు. విమానంలో వస్తే చెట్లను నరక్కుంటూ వచ్చేవాళ్లు. ప్రజల సమస్యలు వినేందుకు కనీసం మాట్లాడనిచ్చేవారు కాదు. మాది ప్రజా ప్రభుత్వం, ప్రజల సమస్యలు వినేందుకే వచ్చా. పరిపాలనలో సంస్కరణలు తేవాలన్నదే మా ఏకైక లక్ష్యం. గత ప్రభుత్వం పది లక్షల కోట్ల అప్పు మనకు మిగిల్చి వెళ్లింది. అప్పు తీర్చడంతోపాటు వడ్డీ కూడా కట్టాల్సి వస్తోంది. గత సీఎం కనీసం మురికి కాల్వల్లో పూడిక కూడా తీయించలేదు. జగన్ 45 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చారు. స్వచ్ఛాంధ్ర కోసం ప్రతిఒక్కరూ కంకణం కట్టుకోవాలి. పరిసర ప్రాంతాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలి" అని చంద్రబాబు తెలిపారు.పేదల పింఛన్లు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచాం. దివ్యాంగులకు పింఛన్ రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంచాం. చరిత్రలో తొలిసారిగా మధ్యతరగతి కుటుంబాలకు బీమా కల్పిస్తున్నాం. స్వర్ణాంధ్ర-2047 పేరుతో ఒక స్పష్టమైన విధానం తీసుకొచ్చాం. ప్రజల తలసరి ఆదాయం పెంచేందుకు కృషి చేస్తున్నాం" అని సీఎం అన్నారు.ఈ సందర్భంగా అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో ఎక్కడా చెత్త కనిపించకూడదని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఏ ఊరు వస్తానో చెప్పను, ఆకస్మికంగా వచ్చి తనిఖీ చేస్తానని హెచ్చరించారు. అప్రమత్తంగా ఉండకపోతే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర తన జీవిత ఆశయమన్న ముఖ్యమంత్రి గతంలో ఆత్మగౌరవం పేరుతో మరుగుదొడ్లు నిర్మాణం చేయించినట్లు చెప్పారు. మళ్లీ కొత్తగా 4 లక్షల 60 వేల మరుగుదొడ్లు నిర్మించబోతున్నామన్నారు. రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రగా మార్చేందుకు ప్రజలతో పాటు ప్రజా ప్రతినిధులు కూడా కలిసి రావాలని కోరారు.అంతకుముందు స్థానిక ఎన్టీఆర్ పార్క్ లో పారిశుధ్య కార్మికులతో సీఎం చంద్రబాబు ముఖాముఖిలో పాల్గొన్నారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. కార్మికులతో కలిసి ఉద్యానవనంలో చెత్త ఊడ్చారు. అనంతరం కూరగాయల హోల్‌సేల్ మార్కెట్‌ను పరిశీలించారు. వ్యర్థాల నుంచి ఎరువుల తయారీపై సీఎంకు అధికారులు అవగాహన కల్పించారు. కూరగాయల మార్కెట్ నుంచి ఐక్యనగర్ పార్కుకు వెళ్లిన చంద్రబాబు పీ-4 విధానంలో ఉద్యానవనం అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనపై అధికారులతో చర్చించారు. జడ్పీ బాలుర పాఠశాల వేదిక వద్దకు స్టాళ్లను పరిశీలించారు. జనపనార ఉత్పత్తులను, చేతి సంచులను చూశారు




# కోకాపేటలో అగ్ని ప్రమాదం

- ఆరుగురికి గాయాలు

**టి మీడియా, మార్చి 15, మణికొండ :**
నగర శివారు ప్రాంతంలోని కోకాపేట ఘర్ బిల్డింగ్‌లోని ఓ రెస్టారెంట్లో గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ఆరుగురికి స్వల్ప గాయాలయ్యాయి. పూర్తి వివరాల్లోకి వెళితే నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని కోకాపేట సర్వీస్ రోడ్డు పక్కనే ఉన్న ఘర్( జి అమరేందర్ రెడ్డి) మల్టీ లెవెల్ బిజినెస్ కాంప్లెక్స్ లోని గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఓ రెస్టారెంట్ కిచెన్‌లో గ్యాస్ లీక్ కావడంతో మంటలు చెలరేగాయి. దీంతో అక్కడే పని చేస్తున్న ఆరుగురు కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురై ప్రమాదం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న స్థానికులు వారిని సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.ఈ మేరకు నార్సింగి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎంవి రమణ గౌడ్ ఘటనస్థలానికి చేరుకొని అధికారులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. సోషల్



మీడియాలో భారీ అగ్ని ప్రమాదం అంటూ వచ్చిన వార్తల నేపథ్యంలో ఆయన ఆకస్మికంగా ఘటనా స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించి ఆసుపత్రికి తరలింపజేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న నార్సింగ్ పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి వెల్లడించారు.

## ఘటనపై విచారణ చేపట్టిన ఫైర్ అధికారులు

కోకాపేటలోని ఘర్ బిల్డింగ్‌లో శనివారం చోటు చేసుకున్న గ్యాస్ లీకేజీ ప్రమాద ఘటనపై అగ్నిమాపక అధికారులు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని లీకేజీకి సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు. ఈ మల్టీ లెవెల్ కమర్షియల్ బిల్డింగ్ లో నిత్యం వివిధ రకాల కంపెనీలకు చెంది వేలాది మంది ఉద్యోగులు ఇక్కడ విధులు నిర్వహిస్తుంటారు. ఇంత భారీ భవనంలో గ్యాస్ లీకేజీ ఏ విధంగా జరిగిందంటూ అధికారులు విచారణ చేపట్టారు. అనంతరం గ్యాస్ లీకేజీ కి సంబంధించిన వివరాలను వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

## ఉపాధి లేదు, ఊరూ బాగుపడదు

- విలీన గ్రామాల వ్యథలు

**టి మీడియా, మార్చి 15, హైదరాబాద్ బ్యూరో :**
ఉపాధిహామీ పథకం రద్దవ్వడంతో : 6 ఏళ్ల కిందట పురపాలికల్లో విలీనమైన పంచాయతీలు అష్టకష్టాలు ఎదుర్కొంటున్నాయి. గతంలో పంచాయతీలుగా ఉన్నప్పుడు అభివృద్ధి నిధులు(డెవలప్‌మెంట్ ఫండ్స్) ఏటా వస్తుండేవి. ఇప్పుడు ఎప్పుడో ఒకసారి మాత్రమే వస్తున్నాయి. తాగునీటి సమస్యను సైతం ఎవరూ పట్టించుకోవడం లేదని విలీన గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బల్దియాల్లో(మున్సిపాలిటీల్లో) విలీనం తర్వాత పంచాయతీల్లో అప్పటి వరకు చేసిన ఉపాధి హామీ పథకం రద్దయి కూలీలు చాలా వరకు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోంది.పట్టణాల్లో దాని స్థానే పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో రుణాలిచ్చి స్వయం ఉపాధికి కొన్ని కార్యక్రమాలు అమలు చేస్తున్నప్పటికీ అవి పూర్తి స్థాయిలో పేదలకు అందడం లేదు. భూమి లేని నిరుపేదలకు నెలకు రూ.1000 చొప్పున అందించేటువంటి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సైతం విలీన గ్రామాల ప్రజలు అనర్హులు. ఇది గ్రామీణ ప్రాంతాల వారికేనని ప్రభుత్వం ప్రకటించింది. 2018లో అప్పటి సర్కారు రాష్ట్రంలో 119గా ఉన్న పుర/నగరపాలికలను 142గా విస్తరించింది.





**విలీనం వల్ల కష్టాలు**
పరిపాలన సౌలభ్యం కోసం అప్పట్లో కొత్తగా ఏర్పాటు చేసిన 23 పురపాలక, నగరపాలికల్లో సమీపంలోని 94 పంచాయతీలను విలీనం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మరో 15 పట్టణ స్థానిక సంస్థలను కొత్తగా ఏర్పాటు చేయడం వల్ల రాష్ట్రంలో పుర/నగర పాలికలు 157కి చేరాయి. పంచాయతీల నుంచి బల్దియాలో విలీనం కావడం వల్ల ఈ గ్రామాలు వార్డులుగా రూపాంతరం చెందాయి. పెరిగిన పన్నులు, ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం, తాగునీటి ఎద్దడి సైతం విలీన గ్రామాల్లో ప్రధానమైన సమస్యగా మారింది.

**అధికంగా నిధులిస్తేనే అభివృద్ధి**
నర్సంపేట మండలంలోని కమలాపూర్, ద్వారకాపేటల్లో 4 ఏళ్ల కిందట మిషన్ భగీరథ పైప్‌లైన్లు వేయగా తాగునీరు నిత్యం రాకపోవడంతో అవి నామమాత్రంగా మిగిలాయి. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఇతరత్రా పనులకు నెలలపాటు తిరగాల్సి వస్తోందని విలీన గ్రామాల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీతో పోల్చితే పురపాలికల్లో ట్యాక్స్?లు అధికంగా ఉంటున్నాయని తనకు కమలాపూర్ పంచాయతీగా ఉన్నప్పుడు ఏటా రూ.612 వస్తే ప్రస్తుతం రూ.1,423 చెల్లించానని స్థానికుడు నరసింహ వెల్లడించారు. పట్టణాల్లోని పేదలకు ముఖ్యంగా విలీన గ్రామాల వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను కల్పించి ఆ ప్రాంతాల అభివృద్ధికి ఎక్కువ నిధులివ్వాల్సిన అవసరం ఉందనే డిమాండ్లు ఎక్కువగా వినిపిస్తున్నాయి.

## పాఠశాల వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారెడ్డి

**టీ మీడియా, మార్చి 15, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణ కేంద్రంలో మామ్స్ విజన్ పాఠశాల యజమాన్యం ఎల్ల గౌడ్ పిలుపు మేరకు వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరు కావడం జరిగింది. చిన్నారెడ్డి మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో మామ్స్ విజన్ పాఠశాలలో విద్య తో పాటు ఆటలకు కూడా తగు ప్రాధాన్యత ఇస్తారని అన్నారు. పదో తరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ఏకాగ్రతతో చదువుకోవాలని సూచించారు. పదవ తరగతి ప్రతి ఒక్క విద్యార్థి విజయానికి, ఉజ్వలమైన భవిష్యత్తుకు మొదటి మెట్టు లాంటిదని, కష్ట పడి చదివి మీ జీవితానికి బంగారు బాటలు వేసుకొని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం వారు చిన్నారెడ్డి ని శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ , పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కేసీఆర్ వర్క్ ఫ్రమ్ హెూమా..?

**వర్క్ ఫ్రమ్ ఫామ్‌హౌసా ..?**

**రూ.57 లక్షల జీతం తీసుకున్నరు**

**టి మీడియా, మార్చి 15,హైదరాబాద్:**
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై తెలంగాణ శాసన మండలిలో సీఎం రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. కేసీఆర్ వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నారా? లేక వర్క్ ఫ్రమ్ ఫామ్‌హౌసా? అంటూ ఎద్దేవా చేశారు. 15 నెలలుగా అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా జీతభత్యాలు పొందుతున్నారని రేవంత్ రెడ్డి ఆగ్రహించారు. ఎమ్మెల్యేగా కేసీఆర్ ఇప్పటివరకూ రూ.57 లక్షల జీతం తీసుకుని కేవలం రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని మండిపడ్డారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.."కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని, అసెంబ్లీకి రావాలని కోరుతున్నా. నిద్రపోయే వారిని లేపొచ్చు కానీ.. నటించే వారిని లేపలేం. సభకు వచ్చి కేసీఆర్ విలువైన సూచనలు ఇవ్వాలి. ఆయన సభకు రాకుండానే లక్షల రూపాయలు జీతంగా తీసుకుంటున్నారు. అసెంబ్లీకి కేసీఆర్ రారు.. ఆయన తన నియోజకవర్గంలోనూ క్షేత్రస్థాయిలో పర్యటించరు. రైతుల ఆత్మహత్యలకు వారి అప్పులే ప్రధాన కారణం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం. ఆరు నెలల్లోనే రూ.25 వేల కోట్ల రుణమాఫీ కింద చెల్లించాం. అన్నదాతలకు క్వింటాల్ వరికి రూ.500 బోనస్ ఇస్తున్నాం. కాళేశ్వరం నుంచి చుక్క నీరు రాకుండానే 1.57 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాంధించాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టింది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం అని ప్రజలే అంటున్నారు. కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే రైతులకు నీరిస్తున్నాయి.ఎన్నికల కోడ్ సాకుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాక రైతుబంధు చెల్లించాం. భూమి లేని రైతు కూలీలకు ఆత్మీయ భరోసా ఇచ్చాం. రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు ఇచ్చే పథకం తెచ్చాం. కాళేశ్వరం నుంచి చుక్కనీరు లేకుండా రికార్డు స్థాయి పంటలు పండాయి. వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లే అని గతంలో కేసీఆర్ అన్నారు. కానీ మేం మొత్తం ధాన్యం కొనుగోలు చేశాం. అలాగే మహిళా సాధికారతకు ఎన్నో పథకాలు చేపట్టాం. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. గృహ జ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. దాని కోసం రూ.1,775 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో కేసీఆర్ ఒక్క మహిళకైనా మంత్రి పదవి ఇచ్చారా?. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే మా లక్ష్యం. మహిళా సంఘాలకు వెయ్యి ఆర్టీసీ అద్దె బస్సులు ఇచ్చాం. వారికి వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లు అందిస్తాం. కేసీఆర్ విషయంలో స్ట్రెచర్‌పై మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉన్నామని" చెప్పారు.కాగా, తెలంగాణ శాసనమండలిలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తుండగానే బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పెద్దఎత్తున నిరసనకు దిగారు. కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం శాసనమండలి నుంచి బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు..ద



## నాపై అసభ్యకర పోస్టులు

**-సోషల్ మీడియా పోస్టులపై మంత్రి సీతక్క**

**టి మీడియా, మార్చి 15, హైద్రబాద్ బ్యూరో:** బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా లబ్ధి పొందాలని చూస్తోందని మంత్రి సీతక్క ఆరోపించారు. సామాజిక మాధ్యమాల ద్వారా తాను కూడా చాలా ఇబ్బంది పడ్డానని, తనపై పెట్టిన పోస్టులకు మానసికంగా ధైర్యం కోల్పోయానని అన్నారు. నిజాయతీగా పని చేసే మహిళల ధైర్యాన్ని సామాజిక మాధ్యమాలు దెబ్బతీస్తుందని తెలిపారు. ఒక మంచి పని చేసి సామాజిక మాధ్యమాలో పోస్టు చేస్తే దాన్ని స్ఫూర్తిగా తీసుకొని మరో 10 మంది సాయం చేసేలా ఉండాలని సూచించారు. మార్చురీ అన్న పదం ఒక వ్యక్తిని ఉద్దేశించి అన్నది కాదని, ఒక పార్టీని అన్నారని వెల్లడించారు.రాజకీయంగా ఎదుర్కోవాలి కానీ, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడమేంటని ప్రశ్నించారు. బాడీ షేమింగ్ చేయకూడదని, సోషల్ మీడియాకి హద్దు ఉండాలని అన్నారు. అబద్ధాలకి బ్రాండ్ అంబాసిడర్‌గా బీఆర్ఎస్ మారిందని, ఒక అబద్ధాన్ని వంద సార్లు చెబితే నిజం అవుతుందని ఆ పార్టీ నమ్ముతోందని తెలిపారు. సోషల్ మీడియాలో బీఆర్ఎస్, బీఆర్ఎస్ అన్నదమ్ములని అన్నారు. సోషల్ మీడియాలో పెట్టే పోస్టుల విషయంలో కట్టడికి ఒక చట్టం తీసుకురావాలని సూచించారు.



**అడ్డు అదుపు లేకుండా పోయింది**
మా ముఖ్యమంత్రి ప్రసంగం అద్భుతంగా ఉందని రోడ్లు, భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తన ప్రసంగంలో అప్పులు, వడ్డీ లెక్కలు స్పష్టంగా అర్థం అయ్యేలా చెప్పారని తెలిపారు. అసెంబ్లీ లాబీల్లో ఆయన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ ఈ 15 నెలల్లో తాము చేసిన అప్పు 45,000 కోట్ల రూపాయలేనని ప్రస్తావించారు. నుంచి సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తే కార్యకర్తలే చూసుకుంటారని కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు రాస్తే చర్యలకు గ్రీన్ సిగ్నల్ లభించిందని స్పష్టం చేశారు. సోషల్ మీడియా పేరుతో అడ్డు అదుపు లేకుండా పోయిందని, శ్రీశైలంలో చిన్న మాట దొర్లితే సామాజిక మాధ్యమాల్లో ఉద్దేశపూర్వకంగా తనని ట్రోల్ చేశారని గుర్తు చేశారు.